

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 11 అక్టోబర్ 2023 | పేజీలు : 04


# బాబు ఆధ్వర్యంలోనే బిందు సేద్యం అభివృద్ధి





నిరసన వ్యక్తం చేస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి, మాట్లాడుతున్న టీడీపీ సీనియర్ నేత పెరుమాళ్ల

- మీకు చేతకానిది మేము చేసి చూపిస్తాం..
- రిలే దీక్షలో టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల

**అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి బెయిలు ఏపి సీఎం జగన్‌కి జైలు అని రైతన్నలతోపాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని ధరల స్థిరీకరణ నిధి ఎక్కడని, గిట్టుబాటు ధర ఎక్కడని, గిడ్డంగి సంస్థలు ఎక్కడని, చెరువులకు నీళ్లు ఎక్కడని పంట నష్ట పరిహారాలు ఎక్కడని, రైతన్నల ఆత్మహత్యలకు దిక్కెవరు, రైతుల ఆత్మహత్యలన్నీ వైసీపీ ప్రభుత్వ హత్యలే అని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశ ంపార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై నిరసనగా అనంతపురం తపోవనం పెరుమాళ్ల జీవానందరెడ్డి కార్యాలయంలో రిలే దీక్షలు నిర్వహించారు. మంగళవారం 15వ రోజు రిలే దీక్షలకు పామిడి మండలం జి కొట్టాల గ్రామ రైతన్నలు సంఘీభావం తెలిపారు. సీఎం డౌన్‌డౌన్, బాబుని వెంటనే విడుదల చేయాలి, అన్యాయ పాలన కొనసాగుతున్దని బాబుని వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేస్తూ ప్రత్యేక హోదా ఎక్కడ, అమరావతి రాజధాని, రైతులకు గిట్టుబాటు ధర ఎక్కడ, మధ్యపాన నిషేధం ఎక్కడ, పోలవరం ప్రాజెక్టు ఎక్కడ ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలియజేశారు. అనంతరం పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ వైఫల్యాలను ఎండగడుతున్న ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టడంలోనే జగన్ పాలనంత సరిపోయిదన్నారు. రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇంత వరకు రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులతో రైతన్నలు తీవ్ర నష్టపోయారన్నారు. రైతన్నలకు గిట్టుబాటు ధర, గిడ్డంగులు కల్పించి ఉంటే పండించిన పంటలను నిల్వ చేసుకుని ధర ఉన్నప్పుడు పంట అమ్మేవాడు, నడిరోడ్డులో పంట పెట్టుకుని వర్షం వస్తే నానిన పంటను ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతన్న ఉన్నారన్నారు. పంట ఉంటే ధర ఉండదు, ధర ఉంటే పంట ఉండదు ఆదుకోవడానికి వైసీపీ ప్రభుత్వం మ ఉందు ఉండదన్నారు. కరెంటు కోతలతో రైతన్నలు పంట పండించుకోలేక వర్షాలు పడక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే యువజన శ్రామిక రైతు పార్టీ (వైసిపి) రైతుల పేరు పెట్టుకున్న వైసీపీ, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తుందన్నారు. పంట నష్ట పరిహారాలలో రైతన్నలకు తూతూ మంత్రంగా డబ్బులు వేసి ఆర్బాటాలు చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి వాస్తవాలలోకి వస్తే రైతుల కన్నీటి గాథ తెలుస్తుందన్నారు. పరదాల మధ్య తిరుగుతున్న జగన్‌రెడ్డికి ఏమీ అర్థం అవుతుందన్నారు. కొత్తగా మోటార్‌కి విద్యుత్ బిల్లులు పెట్టడం సిగ్గు చేటు అన్నారు. రైతన్నల సంక్షేమం కోరేది ఒక తెదేపా అని గుర్తు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ముద్దులు పెడుతూ ప్రత్యేక హోదా, సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేదం, పోలవరం నిర్మాణం, రాజధాని అని చెప్పి ఇచ్చిన హామీలన్ని గాలికి వదిలేశారన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరంలో ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, భూ దందాలు, మహిళలపై అత్యాచారాలు ఎకు ఉక వయ్యాయన్నారు. ఏపికి పరిశ్రమలు లేక నిరుద్యోగ యువత పక్క రాష్ట్రాలకు ఉపాధి కోసం వలసలు వెళ్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ కార్పోరేషన్ లోన్లు నగదును జగన్‌రెడ్డి మళ్లించడం వాటిని ప్రజా ప్రతినిధులు కప్పిపుచడం సిగ్గు చేటన్నారు. ప్రజా వేదికను కూల్చడం ప్రజాదనాన్ని దుర్వినియోగం చేయటం రుషికొండను గుండు కొట్టి పిండి చేయడం సిగ్గు చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో జి కొట్టాల రైతన్నలు కె కాశీనాథ్, శ్రీనివాసులు, నారాయణస్వామి, ముత్యాలయ నాని యాదవ్ సెంచు రమేష్ యాదవ్ తిరుపాలు వెంకటరెడ్డి, మనోహర్ రాయల్, హరినాథ్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యంతో తయారు చేసిన వంటకాలు అద్భుతం



వంటలను పరిశీలిస్తున్న కలెక్టర్



ప్రశంసాపత్రాన్ని అందచేస్తున్న కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

నాణ్యమైన పిడిఎస్ బియ్యంతో తయారు చేసిన వంటకాలు అద్భుతంగా వున్నాయని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి కొనియాడారు. మంగళవారం అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిరంలో ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన పిడిఎస్ బియ్యంతో తయారు చేసిన వంటకాల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్యలతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫోర్టిఫైడ్ రైస్‌పై నెలకొన్న అపోహలు తొలగించాలన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ అనేది బలవర్ధకమైన బియ్యమని కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ వ్యవహారాలశాఖ ఫోర్టిఫైడ్ రైస్ కన్నెల్స్‌పై మార్గదర్శకాలు జారీ చేసిందని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే బియ్యం ఇతర సంక్షేమ పథకాల ద్వారా కేంద్రం పంపిణీ చేసే బియ్యంలో వీటిని కలపాలని నిర్ణయించిందన్నారు. గర్భవతులు, పాలిచ్చే తల్లుల్లో అనిమియ కేసులు ఎక్కువగా వున్నాయన్నారు. ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలన చేసి మనం తీసుకునే ఆహారంలో పౌష్టికాహారం ఏ విధంగా అందించాలి అనేది గమనించి ఫోలిక్‌యాసిడ్, ఐరన్, జింక్, విటమిన్ బి 12 వంటి విటమిన్లు పోషకాహారాలు కలిపి అనంతరం ఆ పిండిని బియ్యం పోలికతో కన్నెల్స్‌గా మార్చుతారన్నారు. బియ్యం ఇతర ఆహార ధాన్యాల్లో ఫోర్టిఫైడ్ రైస్ కన్నెల్స్ కలిపి సరఫరా చేయడం ద్వారా పోషకాహారలోపాన్ని నివారించవచ్చన్నారు. ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంతవ్సరంగా ప్రకటించడం జరిగిందని, మిల్లెట్స్‌ను ప్రభుత్వం వంద శాతం సేకరిస్తుందని, మన జిల్లా చిరుధాన్యాలకు అనుకూలంగా వుందన్నారు. మనం తీసుకునే ఆహార పదార్థాల్లో రోజువారి అలవాట్లలో చిన్నచిన్న మార్పులు తీసుకురావాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ, నగరపాలక సంస్థ డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ ఫోర్టిఫైడ్ రైస్‌పై నెలకొన్న అపోహలను తొలగించాలన్నారు. ఫోర్టిఫైడ్ రైస్‌పై అందరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జె.సి వంటలను పరిశీలించి రుచి చూశారు. వంటలను రుచికరంగా చేసిన వారిని అభినందిస్తూ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సర్టిఫికెట్లు అందచేశారు. నాణ్యమైన పిడిఎస్ బియ్య ంతో వంటలు బాగా చేసిన వారిలో మొదటి బహుమతి లక్ష్మీనరసమ్మకు, రెండవ బహుమతి సంధ్యకు జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, డిఎస్ఓ శోభారాణి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, మెప్మా పిడి విజయలక్ష్మి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, సివిల్ సప్లయ్ ఎఎస్ఓ జగన్‌మోహన్‌రావు, సిఎస్‌డిటిలు జో ్యతి, లక్ష్మీదేవి, ప్రతిమ, హరిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# అనంత మెడికల్ కళాశాల అభివృద్ధికి కృషి



- విద్యార్థుల్లో స్కిల్ డెవలప్‌మెంట్ అవసరం
- ప్రతి రోజూ హాస్టళ్ల పరిశీలన
- విశేష వైద్యసేవలు అందించడమే లక్ష్యం
- అనంతపురం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు ఎస్.మాణిక్యరావు



కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు ఎస్.మాణిక్యరావు

**అనంతపురం, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి**

మెడికల్ కళాశాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అనంతపురం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు ఎస్.మాణిక్యరావు తెలిపారు. మంగళవారం వార్త దినపత్రికతో ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి నిరంతర విద్యార్థి అని, చనిపోయేంత వరకు ఏదోఒకటి అన్వేషిస్తూ కొత్త విషయాలను తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో స్కిల్ డెవలప్‌మెంట్ ఎంతో అవసరమని అన్నారు. నైపుణ్యత ఉంటేనే ఏ రంగంలో అయినా ఎవరైనా రాణించవచ్చునని తెలిపారు. తాను ప్రతి రోజూ హాస్టళ్లను పరిశీలిస్తున్నామని, ఏవైన సమస్యలు ఉంటే తెలుసుకుని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తున్నాని అన్నారు. తమ మెడికల్ కళాశాల నుంచి విద్యనభ్యసించి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ ప్రజలకు విశేష వైద్య సేవలు అందించేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. తాను 1981 సంవత్సరంలో ఎంబిబిఎస్ పూర్తి చేశానని అన్నారు. తాను కర్నూలు నివాసి అన్నారు. మొదట కోడుమూరు ఇతర ప్రాంతాలలో పని చేశానని అన్నారు. 1997 సంవత్సరం నుంచి పదోన్నతిపై కర్నూలు ఆస్పత్రిలో గైనకాలజిస్టుగా పని చేశానని అన్నారు. అసిస్టెంట్‌గా, ప్రొఫెషర్‌గా, ఆ డిపార్టుమెంటుకు హెచ్‌వోడీగా పని చేశానని తెలిపారు. ప్రస్తుతం పదోన్నతి మీద అనంతపురం మెడికల్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా వచ్చానని అన్నారు. కర్నూలులో ఎన్నో కిష్టతరమైన ఆపరేషన్లను చేశానని చెప్పారు. చాలా మంది తమ పిల్లలకు తన పేరు పెట్టుకోవడం చూస్తే చాలా ఆనందంగా ఉందన్నారు. దేవుడు తమకు వైద్యం అందించే శక్తిని ఇచ్చాడని, ఆ శక్తి మేరకే ప్రజల ప్రాణాలను కాపాడుతున్నామని అన్నారు. గర్భసంచి ఆపరేషన్లు చాలా వరకు చేశామని అన్నారు. కర్నూలులో పని చేసే సమయంలో చాలా సమయాల్లో అనంతపురానికి వచ్చానని తెలిపారు. ఇతర మెడికల్ కాలేజీలతో పోలిస్తే అనంతపురం మెడికల్ కాలేజీ చాలా బాగుందని చెప్పారు. విద్యార్థులు కృషి, పట్టుదలతో శ్రమిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. మొత్తం 15 సబ్జెక్టులు ఉన్నాయని, ఆయా ప్రొఫెషర్లకు రోజువారీ టైంటేబుల్ సిద్ధం చేసి ఏ ఒక్క సబ్జెక్టు మిస్సవకుండా బోధించేలా ప్రణాళిక రచించామని తెలిపారు. తమ మెడికల్ కళాశాల నుంచి విద్యనభ్యసించి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ ప్రజలకు విశేష వైద్య సేవలు అందించేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల సమస్యలు ఏవైన ఉంటే వారితో కూర్చొని మాట్లాడి, వారి సమస్యలను పూర్తి తెలుసుకుని పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మొదట విద్యార్థుల బాధను, సమస్యను పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. అప్పుడే పరిష్కార మార్గం కనిపిస్తుందని అన్నారు. హాస్టల్ భవనాలకు మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. ప్రతి రోజూ హాస్టళ్లను తనికీ చేసి అక్కడి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటూమని అన్నారు. విద్యార్థులు కూడా ఏవైన సమస్యలు ఉంటే తమకు నేరుగా తెలుపువచ్చని అన్నారు. విలువలతో కూడిన విద్య, వైద్యం అందించడమే తమ లక్ష్యమని అన్నారు. మెడికల్ కాలేజీ సిబ్బంది, ప్రొఫెషర్లు, విద్యార్థులు అందరమూ కలిసి ఆ కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# పేదల ఆరోగ్యాలకు అండదండ జగనన్న ఆరోగ్య సురక్ష

-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**కొత్తచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

నిరుపేదల ఆరోగ్యాలకు అండదండగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని గ్రామ సచివాలయం నందునిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేసినజిల్లా కలెక్టర్ వైద్యశిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ఓపి, రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటిరూమ్, వైద్యుల కేటాయింపు, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, ల్యాబ్, చిన్నపిల్లల వైద్యం, న్యూట్రీషియన్‌స్టాల్స్, కంటిపరీక్షా కేంద్రాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 7 రకాల పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్‌లో వారి వివరాలను నమోదు చేయాలని, అవసరమైన వారికి కేస్ షీట్లను అందించాలన్నారు. శిబిరాల్లో ఇసిజితో సహా 14 రకాల పరీక్షలు నిర్వహించి 105 రకాల మందులను ఉచితంగా ఇవ్వాలన్నారు. కంటి పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయాలని, గర్భిణీలు ఆరోగ్యంగా ఉండడానికి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను గర్భిణీలు ప్రతి ఒక్కరూ సందర్శించాలన్నారు.

ఈ శిబిరం నందు 350 టోకెన్లు అందజేయడం జరిగిందని, ప్రత్యేక అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, తహశీల్దార్ రామాంజినేయ రెడ్డి, సర్పంచ్ రాధ, నాగరాజు, డాక్టర్లు లలిత భవాని, అశ్వర్థకుమార్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# దైవాను గ్రహంతో రాక్షస ప్రభుత్వం అంతం



శ్రీవారి ఆలయంలో టెంకాయలు కొడుతున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

- చంద్రబాబుకు అన్ని రకాలుగా సంఘీభావం
- జగన్ భవిష్యత్తులో శాశ్వతంగా జైల్లో పెడతారు
- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

రాష్ట్రంలో రాక్షస ప్రభుత్వం అంత మొందించాలంటే మానవ ప్రయత్నంతోపాటు దైవాను గ్రహం అవసరమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో నిర్ధోషిగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ మంగళవారం పట్టణంలోని శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ముఖ ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హేలనగా మాట్లాడుతున్నారని, ఇండియా లేనప్పుడు అరెస్టు చేశారని, ఆయన అరెస్టుకు తనకు ఎటువంటి సంబంధం లేదని, కక్ష లేదని మాట్లాడటం సిగ్గు చేటన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి బాడీ, చూపు, ఆయన మాటలు రాక్షస తత్వానికి దర్పణం కడుతోందని, ఈ విషయాన్ని ప్రజలు కూడా పూర్తి స్థాయిలో గమనించారన్నారు. చంద్రబాబు ఎత్తుకెళ్లారని ఇష్టాను సారంగా మాట్లాడిన జగన్‌మోహన్‌రెడ్డి 21 కేసుల్లో నింధితునిగా ఉన్న నిన్ను ఎనోనసార్లు ఎత్తుకెళ్లారని ఎద్దేవా చేశారు. ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడని చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి

మిగతా 4లో....

# లేని అవినీతిని చంద్రబాబుపై రుద్దాలని చూస్తున్నారు



- జగన్ బెదిరింపులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు భయపడరు - నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

వివరాలు 3లో....

# అక్రమ కేసులకు భయపడేది లేదు



**పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

జగన్మోహన్ రెడ్డి పెట్టే అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విదడుల చేస్తూ ఓటమి భయంతోనే సిఎం జగన్ వ్యవస్థలను అడ్డుపెట్టుకొని చంద్రబాబుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారంటూ పల్లె మండిపడ్డారు. జగన్ కక్షపూరిత రాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళతామని, స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, ఫైబర్‌గ్రిడ్, అంటూ ఒకదాని తర్వాత మరొక కేసులు పెడుతున్నారన్నారు. టిడిపి హయాంలో 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అందులో 60 రూపాలయ అవినీతిని కూడా నిరూపించలేకపోయారన్నారు. రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు నెలకు రూ.149లకే ఇంటింటికి ఇంటర్నెట్ సౌకర్యం, ఫోన్, టివి ఛానల్ సౌకర్యం కల్పించాలని చేసిన ప్రయత్నాన్ని కక్ష సాధింపుతో వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. అయితే జగన్ రాజకీయ కక్షతో దానిని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారన్నారు. ప్రజలకు మేలు చేయాలని చంద్రబాబు చూస్తే జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ వ్యవస్థలను అన్ని నాశనం చేశాడన్నారు. చంద్రబాబుకు బేయిల్ రాకుండా వ్యవస్థలను అడ్డు పెట్టుకొని అన్యాయం చేస్తున్నారన్నారు. వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబు దళితుడిని చంపి, డోర్ డెలివరీ చేసిన ఆ నిందితునికి బేయిల్ ఇప్పించాడన్నారు. ఈ దుష్ట పాలనలో నేరస్తులు బయట తిరుగుతున్నారని, నిరపరాధులు చెరశాలలో ఉంటున్నారని, ఈ నియంత పాలనకు అడ్డుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# పౌరహక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి



సమావేశమైన దృశ్యం

- ఎన్ఐఎ దాడులకు ఖండన

**అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

మేధావులు, రచయితలు, జర్నలిస్టులపై కేంద్ర నిఘా సంస్థ జరుపుతున్న దాడులను అనంతపురం జిల్లాలోని పౌర సంఘాల నాయకులు ఖండించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జిల్లాలో అబ్దుల్‌రసూల్, చంద్రశేఖర్‌లపై జరిపిన దాడిని ఖండిస్తూ వారికి అండగా నిలుస్తామని సంఘీభావం తెలిపారు. అనంతపురం నగరంలోని ఎన్‌జిఓ హోంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ఎంఎల్‌సి గేయానంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం, సిపిఐఎంఎల్, సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసి, ఎన్‌యుఐసిసి, వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీల నాయకులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. జిల్లాలో అబ్దుల్‌రసూల్, చంద్రశేఖర్ నాయకుల ఇళ్లలో ఎన్ఐఎ దాడులు చేయడాన్ని అందరూ సంయుక్తంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

02ATP10_02ATP10.qxd 10-10-2023 PM 10:52 Page 1



## రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన



అమ్మవారికి పసుప కండువాలతో టిడిపి మహిళలు ప్రత్యేక పూజలు

**మడకశిర టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సర కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి అనేది శూన్యమని కేవలం టిడిపి నాయకులు, కార్యకర్తల అక్రమ కేసులు బనాయించడమే వైసీపీ ప్రభుత్వానికి తెలుసని తెలిపారు. బాబు కోసం మేము సైతం అంటూ 108 పసుపు నీరు కుండలతో ఒడిసెలమ్మకు పూర్ణకుంభంతో అభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. నారా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి రాబోయే ఎన్నికలలో జగన్ ముఖ్యమంత్రి అవుదామని అడ్డదారులుగా ప్రయత్నం చేస్తున్నాడన్నారు. 2024 ఎలక్షన్లో వైఎస్ఆర్సిపి పార్టీని బంగాళాఖాతంలో కలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కన్వీనర్లు లక్ష్మీనారాయణ, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, బేగర్లపల్లి రవి, నరేష్ కన్నా క ల్లుమరి సర్పంచ్ నాగరాజు, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, రవీంద్రారెడ్డి. రామాంజినేయులు, లోకేష్, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు మ ఉరళీ, ఐటిడిపి నాయకుడు కాంతరాజు, సత్యసాయి జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షుడు రామాంజినేయులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## నీటి పంపిణీపై న్యాయ పోరాటం చేయండి

-సిఎంకు జలసాధన సమితి నాయకుల లేఖ



వినతిపత్రం అందచేస్తున్న జలసాధన సమితి నాయకులు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

కృష్ణానది జలాలపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు పునఃపంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్ ట్రిబ్యునల్ను నియమించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కృష్ణా జలాల పునః పంపిణీ నిర్ణయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని దీనిపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలని ఉమ్మడి అనంతపురం జల సాధన సమితి నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి తహశీల్దార్ ద్వారా లేఖ వ్రాశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో లేఖ పత్రాన్ని అందచేశారు. కృష్ణా జలాల పునఃపంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఈ ప్రాంతంలో నిరి ్మంచిన ప్రాజెక్టులకు చుక్కనీరు లేక వర్షాలు లేక నది జలాలు పారక భూగర్భజలాలు ఎండిపోయి రైతులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రా ష్ట్రానికి అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆపాలని జలసాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి గౌరవాధ్యక్షులు అడ్వకేట్ రామచంద్రారెడ్డి, అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడి అప్పగింత

**హిందూపురం టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



బాలున్ని అప్పగిస్తున్న దృశ్యం

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీకి చెందిన రవికుమార్ దంపతుల కుమారుడు హర్ష అనే బాలుడు గత మూడు రోజుల క్రితం ఇంటి నుండి తప్పిపోయాడు. అయితే బాలుడు పట్టణంలోని ఇందిరాగాంధీ కూడలి సమీపంలో తిరుగుతుండడంతో స్థానికులు గమనించి ఒకటవ పట్టణ పోలీసులకు అప్పగించారు. దీంతో కానిస్టేబుళ్ల ర ంగస్వామి, కొల్లప్పలు ప్రత్యేక చొరవ చూపి బాలుడు ఆచూకి కనుగొని మంగళవార ం తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ విషయంపై స్థానికులు కానిస్టేబుళ్లను అభినందించారు.

## చంద్రబాబు కోసం తేదేపా నాయకులు పూజలు



పూజలు నిర్వహిస్తున్న నాయకులు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ను నిరసిస్తూ ఆయన త్వరగా జైలు నుండి విడుదల కావాలని పట్టణంలోని ప్రసిద్ధి శ్రీసూగూరు ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రాజకీయ కక్షతోనే చంద్రబాబును జైలుకు పంపాడని, నెల రోజులు గడిచినా ఇంత వరకు ప్రభుత్వం సరైన ఆధారాలు చూపించలేదని ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేసి వైసిపి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. అదేవిధంగా రేపటి నుండి ప్రజల్లోకి వెళ్లి ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంబికా లక్ష్మినారాయణ, డిఇ రమేష్, చంద్రమోహన్, దేశాయి మురళి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్పస్వామి ఆలయానికి స్థలం కేటాయించండి

**హిందూపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 27వవార్డు అంబేద్కర్నగర్లో శ్రీఅయ్యప్పస్వామి ఆలయం నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించాలని ఆదే విధంగా వార్డు సమస్యలపై అంబేద్కర్నగర్కు చందిన నవీన్ ఆధ్వర్యంలో స్థానికులు వైకాపా సమన్వయకర్త దీపిక భర్త వైకాపా నాయకులు వేణురెడ్డిని కలిసి కోరారు. దీనిపై వేణురెడ్డి స్పందిస్తూ అధికారులతో మాట్లాడి త్వరలోనే శ్రీఅయ్యప్పస్వామి ఆలయానికి స్థలాన్ని కేటాయిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, సుభాష్, గాంధీ, అనిల్, శరత్, అశోక్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాహనాల వేలం

**హిందూపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

హిందూపురం సెబ్ పోలీసుస్టేషన్ పరిధిలో అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు బుధవారం వేలం నిర్వహించనున్నట్లు సెబ్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత తెలిపారు. సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో వేలంపాట జరుగుతుందని ఆసక్తిగల వారు ఆధార్కార్డు జిరాక్స్ కాపీ వెంట తీసుకుని వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

## ప్రతి ఇంటా ఆరోగ్య రక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష



మాట్లాడుతున్న కమిషనర్

**పెనుకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

ప్రతి ఇంటా ఆరోగ్య రక్షణకే జగనన్న సురక్ష కార్యక్రమమని నగర పంచాయితీ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ హై స్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మ కుమార్ పులు తీసుకొచ్చిందన్నారు. ఏపిని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాల్లో ప్రజలకు వైదయ పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ రెఫరల్ ఆసుపత్రులకు పంపనున్నట్లు చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్ద ఎత్తున ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సునీల్ పట్టణ పార్టీ కన్వీనర్ బోయ నరసింహులు, కౌన్సిలర్లు తయూబ్, సద్దాం భాస్కర్ నాయక్ బోయ బాబు గణేష్ పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు..

ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం.. - రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అక్రమంగా చంద్రబాబుపై వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని అక్రమ కేసులతో రాజకీయ కక్షసాధిస్తున్నారని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మంగళవారం బాలాజీ నగర్ టిడిపి కార్యాలయంలో ఆయన పత్రికలతో మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్మెంట్ ఇన్నర్ రింగ్ రోడ్ ఫైబర్ గ్రిడ్ అంటూ ఒకదాని తర్వాత ఒకటి కేసులు పెడుతున్నారన్నారు. టిడిపి హయాంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రెండున్నర లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినప్పటికీ దాన్ని జగన్ రాజకీయ కక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి ఉపాధి లేకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు. రిమాండ్ రిపోర్టులో సైతం 145 కోట్లని, 279 కోట్లని పేర్కొంటూ ఒకదానికొకటి పొంతన లేని ఆరోపణలు చేస్తున్నారని వారు ఆరోపించారు. జగన్ అన్ని కేసులు చంద్రబాబుపై పెట్టినా ఒక్క కేసులోనూ వాస్తవాలు నిరూపించలేకపోయారన్నారు. ఈ ప్రభుత్వ తీరుకు నిరసనగా మేము ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, కన్వీనర్ లక్ష్మినారాయణ, టిడిపి నేత మల్లికార్జున, కళ్ల మరి సర్పంచు నాగరాజు, హనుమంతనపల్లి నాగరాజు పాల్గొన్నారు.

## మళ్లీ నువ్వెందుకు జగన్రెడ్డి..

- జగన్కు రెండో ఛాన్స్ ఇస్తే రాష్ట్రం నాశనమే - తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత



మాట్లాడుతున్న సవిత

**పెనుకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

మళ్లీ నువ్వెందుకు జగన్రెడ్డి అంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత మండి పడ్డారు. మగళవారం తన కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని జగన్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వేశారని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగున్నరేళ్లుగా తన అరాచక పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రి జగన్రెడ్డి అని మళ్లీ జగనే ఏపి కావాలనడం విడ్డూరంగా ఉందన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకుండా మోసం చేసినందుకా.. అధికారంలోకి వస్తే మెగా డిఎస్సీ అని ఒక టీచర్ పోస్టు భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసినందుకా..? ఏపీలో నాణ్యత లేని మద్యాన్ని ప్రజలతో తాగించి, వారి ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నందుకా..? అని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక 2డా అభివృద్ధి లేదని ఒక్క పరిశ్రమ రాలేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవనాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, నంజప్ప కురుబవాండ్లపల్లి, మాజీ సర్పంచు సోము, మాజీ వైస్ సర్పంచు సుబ్రహ్మణ్యం, త్రివేంద్రనాయుడు, మారుతిప్రసాద్, వాసుదేవరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు ఆఫీసులో చకచకా పనులు

**అగళి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



పనులు చేస్తున్న తహశీల్దారు జమానుల్లా ఖాన్

అగళి తహశీల్దారు జమానుల్లా ఖాన్ సామా న్యుల పనులను చకచకా చేస్తూ ఫైళ్లను క్లియర్ చేస్తున్నారని ప్రజలు చ ర్చించు కుం టున్నారు. తహశీల్దారు పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి 1బిల మస్యల నుంచి మ్యూటేషన్, పాస్ పుస్తకాలు ల్యాండ్ సర్వే భూ సమస్య లు ఇలా క్యాస్ట్, ఇన్కం సర్టిఫికెట్ల, తహశీల్దారు కార్యాలయంలో జరిగే పనులను త్వరగా పూర్తి చేస్తూ ప్రజల, రైతుల మన్ననలు పొందుతున్నారు. గతంలో పాస్ పుస్తకాల కోసం మ్యూటేషన్ల కోసం 1బిల కోసం ఇబ్బందులు పడ్డామని రైతులు అంటున్నారు. తహశీల్దారు జమానుల్లా ఖాన్ పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పనులు త్వరిగతిన పూర్తి అవుతున్నాయని, తహశీల్దారు భవిష్యత్తులో కూడా మండల ప్రజల సమస్యలను ఇలాగే పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నిర్మించుకున్న మరుగుదొడ్లకు బిల్లులు ఇవ్వండి

**అగళి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

స్వచ్ఛభారత్ కింద గ్రామాల్లో మరుగుదొడ్లు లేని వారు నిర్మించుకున్న మరుగుదొడ్లకు బిల్లులు ఇవ్వాలని లబ్దిదారులు కోరుతున్నారు. పర్యవరణాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చింది. కానీ మండలంలో నిర్మించుకున్న వారికి సత్వరమే బిల్లులు కావడంతో ఇబ్బందులు పడుతున్నామని మండలప్రజలు అంటున్నారు. బ్యాడిగెర పంచాయితీలో నిర్మించిన 15 మరుగుదొడ్లకు ఇంత వరకు బిల్లులు రాలేదని లబ్దిదారులు వాపోతున్నారు. మండల వ్యాప్తంగా మరుగుదొడ్లు అవసరమైన వారు ఇంకా వందలాది మంది ఉంటున్నారని, పేదలు ఇంకా బహిర్భూమికి బయటికి వెళ్తున్నారని, కొత్తగా మరుగుదొడ్లను నిర్మించుకున్న వాటికి సత్వరమే బిల్లులు మంజూరు చేయాలని, కొత్తగా నిర్మించుకునే వారికి మరుగుదొడ్లను మంజూరు చేయాలని పేదలు కోరుతున్నారు.

చంద్రబాబును జైలుకు పంపినా .. పవన్ కళ్యాణ్ను దూషించినా ...

## వైసిపి మైలేజీ పెరగదు

- ధర్మవరం జనసేనాని చిలకం మధుసూధనరెడ్డి



మాట్లాడుతున్న చిలకం మధుసూధనరెడ్డి

**ధర్మవరం టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ను ఇష్టాను సారంగా దూషించినా వైసిపి మైలేజీ పెరగదని ధర్మవరం జనసేనాని, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధనరెడ్డి అన్నారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ దుచ్ఛర్యలకు జనసేన-టిడిపి ఉమ్మడి పార్టీకి ప్రజల్లో మరింత క్రేజీ పెరిగిందని తెలిపారు. ప్రజలను భయాందోళనలకు గురిచేసి, ప్రతిపక్ష నాయకులపై అక్రమంగా కేసులు బనాయించి 2024 ఎన్నికల్లో గెలవాలని రచించిన ప్రణాళిక తిరగబడుతుందన్నారు. అధికారం శాశ్వతం కాదని గమనించాలని ఆయన సూచించారు. వైసిపి అరాచకపాలనను ప్రజలు గమనిస్తున్నారని గుర్తుచేశారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబునాయుడు పల్లకీని మోస్తున్నాడని, తమ కోసం ఆయన రాజకీయాలు చేయరని ధర్మవరం ఎంఎల్ఎ అనడంపై ఆయన మండిపడ్డారు. ఎవరి పల్లకీని మోసి కేతిరెడ్డి కుటుంబం రాజకీయాలలోకి వచ్చిందో తెలపాలని ఆయన కేతిరెడ్డిని డిమాండ్ చేశారు. జగన్మోహన్రెడ్డి, కేతిరెడ్డి కుటుంబాల చరిత్రలు అందరికీ తెలిసిందేనన్నారు. జగన్ మోహన్ రెడ్డి సంస్కారంలేని వారు కాబట్టి కేతిరెడ్డికి టిక్కెట్టు ఇచ్చారని ఆయన దుయ్యబట్టారు. తిరిగి ఈ సారి టిక్కెట్ పొందేందుకే స్వచ్ఛమైనా నాయకుడు పవన్ కళ్యాణ్పై దూషణలపర్వం కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## అప్పరాశ్చెరువులో పంటకోత ప్రయోగం

**బత్తలపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న అధికారులు

మండలంలో 2023 ఖరీఫ్ సీజనులో అప్పరాశ్చెరువు గ్రామంలో రైతులు సాగుచేసిన వేరుశనగ పంటలో అధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. మంగళవారం ఏఓ ఓబిరెడ్డి పర్యవేక్షణలో ఏఎస్ఓ కేఎల్ఎన్ శర్మ రైతు జయరామిరెడ్డికి చెందిన 76/1లో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. వేరుశనగ పంటలో దిగుబడి అంచనా కోసం ప్రభుత్వం నిర్దేశించిన 5ఇంటు5 నిష్పత్తిలో నిర్వహించిన పంటకోత ప్రయోగంలో 3.2కేజీల దిగుబడి వచ్చినట్లు ఏఎస్ఓ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఉపేంద్రరెడ్డి ఎంపిఈఓ రవికుమార్చ రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వారిచే కళాజాత



కళాజాతతో బ్యాంకు సేవలను ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కె.లోచర్ల గ్రామంలో కొత్తచెరువు శాఖ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వారు బ్యాంకు యొక్క సేవలను వివరిస్తూ కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటపాటలతో ప్రజలకు బ్యాంకు అందించే సేవలను వివరించడం జరిగింది. ముఖ్యంగా పిఎంజెజెబివై, పిఎంఎస్బివై, ఎఆర్వై, ఎస్హెచ్జి గ్రూపులకు అందిస్తున్న వివిధ రకాల సేవలను మేనేజర్ శబాస్టియన్ రాజ, అసిస్టెంట్ మేనేజర్ పవన్కుమార్లు వివరించారు. బ్యాంకు ద్వారా అతితక్కువ వడ్డీతో అందించే బంగారు రుణాలు, వ్యాపార రుణాలు, లావాదేవీల వివరాలను ప్రజలకు తెలియపరచారు. ఈ కార్యక్రమంలో వారితో ఆపటు బిజినెస్ కరస్పాండెంట్ నాగేంద్ర, సర్పంచ్, ఎంపిటిసి నాయకులు నారాయణ స్వామి, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకం నిరుపేదలకు వరం



కిట్ల పంపిణి దృశ్యం

**అమరాపురం,అక్టోబర్ 10,ప్రభాతవార్త**

మండల పరిధిలోని కె శివరం సచివాలయం నందు పాఠశాల ఆవరణంలో సచివాలయ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం ప్రత్యేకంగా వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు ఇది నిరుపేదలకు వరమని అమరాపురం ఎంపిపి ఈరన్న పేర్కొన్నారు.ఈ కార్యక్రమయం నందు ఎంపిడిఓ మునిస్వామి,స్థానికి సర్పంచ్ మంజుల చాత్తన్న,వైస్ ఎంపిపి కృష్ణమూర్తి,జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి,సీనియర్ వైకాపా నాయకులు పేలుబండ ప్రసాద్,అంబరీష్ బాబు,తిమ్మన్న,కార్యదర్శి మనోహర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టి ప్రతి కుటుంబానికి ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్లు ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు మెరుగైన ఆరోగ్య సేవలను గ్రామ స్థాయిలో అందించాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురథ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని స్థానికి ప్రజా ప్రతినిధులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,విధిగా ప్రజలకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు.అదేవిధంగా స్థానిక అంగన్వాడి కార్యకర్తలు ఈ శిభిరం నందు పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేసి ప్రజలకు దీనిపై అవగాహన కల్పించారు.ప్రతి నిత్యం ఎలాంటి ఆహారం తీసుకోవాలనే దానిపై వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్లు విచ్చేసిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులను పంపిణి చేశారు.ఆందూలో 104 సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొని ప్రజలకు ఏర్పాట్లు చేశారు.

## శ్రీసుబ్రమణ్యస్వామికి విశేషపూజలు

**గుంతకల్లు టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



మద్దికెర మద్దమ్మకుంటపై వెలసిన కలియుగ ప్రత్యక్షదైవం, ఆరోగ్యప్రాదత శ్రీసుబ్రమణ్య స్వామికి మంగళవారం పంచామృతాభిషేకాలు, విశేషపూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఎస్.విజయ ప్రసాద్యాదవ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ప్రభుత్వ భూమి కబ్జాకాకుండా కాపాడండి



కలెక్టరేట్ నందు అధికారులకు వినతిసమర్పిస్తున్న ముదిగుబ్బ వాసులు

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:**

ముదిగుబ్బ మండలం గుంజేపల్లి గ్రామం నందు రెవెన్యూ పరిధిలోని కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాకోర్ల చేతిలోకి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని ముదిగుబ్బ గ్రామానికి చెందిన ప్రజలు ఎద్ద ఎత్తు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. మంగళ వారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంకుచేరుకున్న ముదిగుబ్బ గ్రామస్తులు కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో అక్కడే ఉన్న ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కంఠగానినారాయణ స్వామి, మాజీ ఎంపిటిసిలక్ష్మినారాయణ, దేవేంద్ర నాథ్ రెడ్డి, దిలీప్, నీలకంఠ, లక్ష్మినారాయణ, సురేష్ రెడ్డి, రాఘవ, రామాంజి, నెట్టెం భాస్కర, చలపతి, గుర్రం చంద్ర, పోతులయ్య, లేపాక్షి, లక్ష్మినారాయణ, పి.రామ్మోహన్, తదితరులు మాట్లాడుతూ, ముదిగుబ్బకు అనుకుని ఉన్న గుంజేపల్లి రెవెన్యూ స్థలంలో 823బి, 821 సర్వే నెంబర్కు సంబంధించి దాదాపు రెండెకరాల 22 సెంట్ల భూమి ఉందని, ఈ భూమి హైవేకు ఆనుకొని ఉండడంతో పాటు భూమి ప్రక్కనే ముదిగుబ్బ గ్రామంలోకి ప్రవేశించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కొన్ని భవనాలు కూడా వెలసడంతో ఆ భూమి విలువ భారీగా పెరిగిందని, దీంతో కన్నుబడ్డ కొందరు కబ్జాదారులువాటిని ఆక్రమించి ప్లాట్లు వేసి అమ్ముకోవడానికి కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఇప్పటికే కబ్జాదారులు ఆ భూములకు వెళ్ళి జెసిబిలతో చదును చేశారని, ఎంతో విలువైన ఈ భూములు భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాలకు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతో దోహదపడతాయన్నారు. మండల స్థాయి అధికారులు కూడా కాసుల కోసం కక్కుర్తి పడి కబ్జాదారులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి అన్యాక్రాంతం కాకుండా చూడాలని వారు కోరారు.

జాతీయ స్థాయి ఇన్స్పైర్ మనక్ పోటీలకు

## శ్రీసత్యసాయి జిల్లా ప్రాజెక్టులు



ఇన్స్పైర్ మనక్కు ఎంపికైన శ్రీసత్యసాయి జిల్లా విద్యార్థులు, గైడ్టీచర్లు దృశ్యం

**కొత్తచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

ఇన్స్పైర్ మనక్ సైన్స్ ఫేర్ పోటీలకు శ్రీ సత్యసాయి జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి తెలియజేశారు. ఈ నెల 9వ తేదినుండి 11వ తేది వరకు నిర్వహించే జాతీయ స్థాయి ఇన్స్పైర్ మనక్ పోటీలు ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించడంజరుగుతుందన్నారు. ఈ పోటీలకు జిల్లాలోని తలుపుల మండలం ఓబుల్ రెడ్డిపల్లి జడ్పిహెచ్ఎస్కు చెందిన కె.విశ్వనాథ్ గైడ్ టీచర్ రెడ్డి ప్రవీణ్ కుమార్ సహకారంతో ఫార్మర్ అండ్ ఫ్రెండ్ అగ్రికల్చర్ స్ప్రేయర్ ప్రాజెక్టు, అలాగే లేపాక్షి మండలం పులమతి జడ్పిహెచ్ఎస్కు చెందిన ఎస్ రహీం, గైడ్ టీచర్ గిరిధర్ తనూజల సహకారంతో అనిమల్ రెపలెంట్ ప్రాజెక్టులు ఈ జాతీయ స్టాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఆ విద్యార్థులను గైడ్ టీచర్లను జిల్లా విద్యాశాఖ అధికారులు అభినందించారు.

## వివిధ కేసులో అక్రమ మద్యం పట్టివేత



పట్టుబడ్డ మద్యంను చూపుతున్న పోలీసులు

**పుట్టపర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో అడిషనల్ ఎస్పి, స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో/డిఎస్ఇఓ అయిన ఎన్.విష్ణు ఆదేశాల మేరకు నిర్వహించి పోలీసు దాడులలో జిల్లా వ్యాప్తంగా 165 డిఐపిఎస్, 40 ఎన్ఐపిఎస్ మొత్తం 22.05లీటర్ల మద్యంను సీజ్ చేయడంతో పాటు, 60 లీటర్ల బెల్లపుఊట, రెండు ద్విచక్రవాహనాలు సీజ్ చేసినట్లు జిల్లా పోలీస్ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. చెన్నేకొత్తపల్లి సబ్ స్టేషన్ పరిధిలో వేపకుంటపల్లి పరిసర ప్రాంతాల్లో 60 లీటర్ల బెల్లపు ఊటను ముద్దాయి ముందే ధ్వంసం చేయడం జరిగిందన్నారు. హిందూపురం సెబ్ స్టేషన్ రైడ్ పార్టీ నాగరాజు అనే ముద్దాయిని దూపుర్ నుండి కోనాపురం పోవు బస్సు రోడ్డు సమీంలో గల నగలకట్ట వద్ద పట్టుకొని అతిని వద్ద నుండి 30 నిప్స్ (180ఎంఎల్), ఓల్డ్ తావెర్న్ విస్కీ 1తో పాటు ద్విచక్రవాహనంను, తనకల్లు సెబ్ స్టేషన్ పరిధిలో కావలి అలివేలమ్మ వద్ద నుండి 71 డిప్స్ హైవార్డ్స్ చీర్స్ విస్కీ, తూముకుంట చెక్పోస్టు వద్ద జి.బజ్జప్ప అనే ముద్దాయి నుండి 10 నిప్స్ ఓల్డ్ టావెర్న్ విస్కీ, 15 డిప్స్ ఆఫ్ హైవార్డ్ విస్కీ, తూముకుంట చెక్పోస్టు పరిధిలోనే శ్రీరామప్ప అనే ముద్దాయి వద్ద నుండి 15 నిప్స్ ఓల్డ్ టావెర్న్ విస్కీ, 55 డిప్స్ ఆఫ్ హైవార్డ్ విస్కీ, ఒక టివిఎస్ ఎక్స్ఎల్ వాహనంను స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. అలాగే మడకశిర సెబ్ స్టేషన్ పరిధిలో శివన్న అనే ముద్దాయి వద్ద నుండి 24 డిప్స్ హైవార్డ్ చీర్స్ విస్కీ, స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## సభ్యత్వ నమోదు చేపట్టిన భారత చైతన్య యువజన పార్టీ

**పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో భారత చైతన్య యువజన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టింది. మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా ఇన్చార్జ్ బాల రామాంజినేయులు యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఓడిసి మండలంలో గడప గడపకు వెళ్ళి భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు యొక్క మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు ప్రజలకు పార్టీ చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు, పార్టీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్

**విడపనకల్లు, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

మండలంలోని పాల్తూరు గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం సాయంత్రం దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచు బ్యూలరాణి మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా ఫాగింగ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇఓఆర్డి సత్యబాబు మాట్లాడుతూ ప్రజలు కూడా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. గ్రామంలో పలు వీధుల్లో సిబ్బందిచే దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు తదితర వ్యాధులు ప్రబలే అవకాశం వున్నందున చుట్టుపక్కల మురికి నీరు నిల్వ వుండకుండా చూడాలన్నారు. ఈ కార ్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వైసిపి నాయకులు రాజశేఖర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

03ATP10_03ATP10.qxd 10-10-2023 PM 11:28 Page 1



## జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడం స్మార్ట్ మీటర్ల పెట్టడం ఉపసంహరించుకోవాలి - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

రాప్తాడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో వచ్చినప్పటి నుంచి విద్యుత్ విని యోగదారులపై భారాలు ప్రభుత్వాల విధానాలు, అధికారంలో ఉన్న బిజెపి ప్రభు త్వం కార్పోరేట్ అనుకూల ప్రభుత్వం. విద్యుత్ రంగాన్ని పూర్తి ప్రైవేటీకరించేందుకు నూతన విద్యుత్ చట్టాన్ని తెచ్చింది. దేశంలో అందరి కంటే ముందు అమలు చేసేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడం స్మార్ట్ మీటర్ల పేరుతో అదాని కంపె నీకి వేల కోట్లు దోచిపెట్టడానికి శ్రీకారం చుట్టింది. ఇంధన సర్దుబాటు చార్జీలు సరి చార్జీల, ట్రూ ఆఫ్, సెస్ పేరుతో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 450 కోట్లు విద్యుత్ చార్జీలు పెంచి కోట్ల భారాన్ని ప్రజలపై వేసింది. ప్రజలు పంటలు లేక పెట్టిన పెట్టుబడులు చేతికిరాక అష్ట కష్టాలతో కొట్టుమిట్లాడు తుంటే ఇప్పుడు విద్యుత్ చార్జీల బారాలు ప్రజలకు వేసేందుకు సిద్ధమయ్యారు. గతంలో 2వేల సంవత్సరంలో విద్యుత్ చార్జీలు పెంచినందుకు అప్పటి టిడి పి ప్రభుత్వానికి ప్రజలు వామపక్ష పార్టీలు గట్టిగా బుద్ధి చెప్పడం జరిగింది. అప్పట్లో ముగ్గురు చనిపోవడం కూడా జరిగింది. అప్పటికి నుంచి దాదాపు 15 సంవత్సరాలు విద్యుత్ చార్జీలు పెంచలేదు మరి ప్రస్తుతం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వత్తాసు పలుకుతూ నేడు కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేస్తూ ఉంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కూడా విద్యుత్ చార్జీల పెంపు గురించి ఆలోచించలేదు. మరి ఇప్పుడు తన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి కరెంటు చార్జీలు పెంచే స్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు మండల కార్యదర్శి రవీంద్ర సిపిఎం ఎండల కార్యదర్శి పోతు లయ్య రైతు సంఘం నాయకులు చలపతి ఏఐవైఎఫ్ రాప్తాడు నియోజ కవర్గం కార్యదర్శి ధనుంజయ రసూల్ బాషా తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నేతలు

## అతివృష్టి అనావృష్టితో అనంత కరవు తీవ్రస్థాయిలో ఉంది

### - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ - ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో కరువు తీవ్రస్థాయిలో ఉందని గ్రామీణ ప్రాంతాల వ్యవసాయ కూలీలకు సరైన ఉపాధి లభించడం లేద ని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి సం యుక్తంగా పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం కామ్రేడ్ నీలం రాజశేఖ ర్‌రెడ్డి భవన్‌లో ఏపి వ్యకాస ఆఫీసు బేరర్స్ సమావేశంజిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సంగప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార ్యక్రమానికి జాఫర్, కేశవరెడ్డి ముఖ్య అతితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అతి వృష్టి అనావృష్టి కాంణంగా ఈ ఏడాది తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని ముఖ్యంగా రాయలసీమతోపాటు ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత దారుణమైన కరువు ఛాయలు ఏర్పడ్డాయని విచారం వ్యక్తం చేశారు. డౌన్ టు ఎర్త్ సంస్థ చేసిన సర్వే ఇందుకు నిదర్శనమని అన్నారు. కరువు కోరల నుంచి పేదలు, వ్యవసాయ కూలీలు, రైతులను విముక్తి చేసి వలసలు ఆపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం చర్యలు తీసుకోక పోవడం దురదృష్ట కరమని ఏకరు వు పెట్టారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యం లోరాష్ట్ర సదస్సు ఈ నెల 17న జిల్లా కేంద్రంలోని సంఘమేష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర సదస్సును అన్ని వర్గాల ప్రజలు జయప్ర దం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో వ్యకాస డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పెద్ద య్య, ఆఫీస్ బేరర్స్, తిరుపాలు, దేవేంద్ర, చెండ్రాయుడు, శివ, శీనా, రామాంజినేయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నేతలు

## కానిస్టేబుల్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం సహచర బ్యాచ్ మేట్లు ఆర్థిక సాయం

### - కిడ్నీ బాధిత కానిస్టేబుల్‌కు రూ.2.13 లక్షల నగదు అందజేసిన జిల్లా ఎస్పీ
### - ఇదివరకే రూ.6 లక్షలు అందజేసిన ఆర్డిటి వారికి కృతజ్ఞతలు తెలియజేసిన జిల్లా ఎస్పీ
### - సాయం అందించిన సహచర బ్యాచిమేట్లకు ఎస్పీ అభినందన

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం డిటిసిలో పని చేస్తున్న కానిస్టేబుల్ ఎన్.రవికుమార్ (పిసి నెంబర్ 3144)కు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం సహచర బ్యాచిమేట్లు ఆర్థి క సాయం అందించారు. జిల్లా ఎస్పీ శ్రీకెకెఎన్ అన్బురాజన్ ఐపిఎస్ చేతు ల మీదుగా బ్యాచిమేట్లు, డీసీఆర్బి, రాయదుర్గంరూరల్, కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం రూరల్ సిఐలు విశ్వనాథచౌదరి, యుగంధర్, తేజోమూర్తి, శ్రీనివాసులాధ్వర్యంలో సమీకరించిన మొత్తం రూ.2.13 లక్షల నగదును ఈ రోజు అందజేశారు.

ఇది వరకే ఆర్డిటి వారు జిల్లా ఎస్పీ సూచనలతో సదరు కాని స్టేబుల్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం రూ.6 లక్షలు అందజేశారు. మాన వత్వంతో సదరు మొత్తాన్ని అందజేసిన, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌కి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలి యజేశారు. అదే విధంగా రూ.2.13 లక్షల సాయం అందించిన సహచర బ్యా చిమేట్లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయ్ భాస్కర్‌రెడ్డి, డిసి ఆర్‌బి సిఐ విశ్వనాథ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుదాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, సహచర కానిస్టేబుళ్ల తదితరులు పాల్గొన్నారు.



కిడ్నీ బాధిత కానిస్టేబుల్‌కు రూ.2.13 లక్షల నగదు అందజేస్తున్న జిల్లా ఎస్పీ

## చంద్రబాబు విడుదలకు ప్రత్యేక పూజలు - శివాలయంలో 101 టెంకాయల సమర్పణ

గార్లదిన్నె, అక్టోబర్ 10 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో తెలుగు దేశం పార్టీ నియోకజవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కేశవాపురం గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నూట ఒక్క టెంకాయ కొట్టి చంద్రబాబు అక్రమ విడుదల వెంటనే చేపట్టాలని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అవినీతి రాజ్యం పరిపాలిస్తుందని ధర్మాన్ని అక్రమ అరెస్టుతో బంధించడం సమంజసం కాదని మచ్చలేని అవినీతి మరక లేనటువంటి 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినటువంటి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి ఎలాంటి ఆధారాలు లేకుండా సైకో ముఖ ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమంజసం కాదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన సైకో పద్దతులను మార్చు కోవాలని ఎక్కడైనా రాష్ట్రంలో అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టు చేయడం ఈ ముఖ్యమంత్రి దక్కుతుందని వారు తెలియజేశారు. ఎప్పటికైనా మరకలేని చంద్రుడు వలె నారా చంద్ర బాబునాయుడు విడుదల కావడం జరుగుతుందని అందులో భాగంగానే శివాలయంలో ప్రత్యే క పూజలు నిర్వహించడం జరిగిందని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య టిఎన్ టియుసి జిల్లా అధికార ప్రతినిధి బాబయ్య తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి దాబా జగదీష్ క్లస్టర్ అంజి, ఐటిడిపి నియో జకవర్గ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్‌గౌడ్, మండల కన్వీనర్ పాండు మాజీ మండల కన్వీనర్ గోరకాటి వెంకటేష్ సుధాకర్‌రెడ్డి పుల్లన్న ఎల్‌ఐసి ఆదినారాయణ గార్లదిన్నె శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు గ్రామీణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



టెంకాయలు కొడుతున్న టీడీపీ నేతలు

## కౌశల్ క్విజ్-2023 పోస్టర్స్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖాధికారి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

భారతీయ విజ్ఞాన మండలి, ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రంపై నిర్వహిస్తోన్న కౌశల్ క్విజ్-2023 పోస్టర్లను మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి వి.నాగరాజు ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ.. కౌశల్ క్విజ్ ఎంతో ఉన్నత ప్రమాణాలతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్దిష్ట తేదీలతో నిర్వహించబడు తోందని ప్రభుత్వ పాఠశాలలోని సైన్స్, మ్యాథ్స్, సోషల్ ఉపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థులు విరివిగా పాల్గొనేలా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. జిల్లా సైన్స్ అధికారి బాలమురళీ కృష్ణ మాట్లాడుతూ.. పిల్లల ఆలోచనలు శాస్త్ర సాంకేతిక రంగాలపై కేంద్రీకరించేలా చేసి విజ్ఞాన శాస్త్ర విజయాలను వారికి తెలియజేయాలని కోరారు. అప్కాస్ట్ కోఆర్డినేటర్ ఆనంద్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ 5వ తేదిలోగా పాఠశాల విద్యార్థులను రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌశల్ క్విజ్ జిల్లా కోఆర్డినేటర్ రాము, రామచంద్ర, మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్, డి.మదన్ మోహన్, సమగ్ర శిక్ష సిబ్బంది గురుముని కృష్ణ, నారాయణ స్వామి పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు సైట్‌ను సంప్రదిం చాలని, జోలా కోఆర్డినేటర్ రాము 863909 4539 నెంబర్‌కు సంప్రదించాల ని కోరారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి

## స్కూల్ గేమ్స్ సెలక్షన్లు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ సెలక్షన్‌లో భాగంగా మంగళవారం షటిల్ బ్యాడ్మింటన్, యోగా క్రీడల్లో అండర్-17, 14 బాల, బాలికల పోటీలు జరిగాయి. వీటిలో యోగా కొత్తూరు జూనియర్ కళాశాలలో, షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్‌స్టేడియం అశోక్‌నగర్‌లో జరిగాయి. ఇందులో యోగా క్రీడలకు 150 మంది విద్యార్థినీ విద్యార్థులు, షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో 250 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో అనంతపురం జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ బి.సుగు ణమ్మ, సత్యసాయిజిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ అంజన్న, ఎస్‌జిఎఫ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎల్.నాగరాజు ఆధ్వర్యంలో జరిగాయి. జిల్లా స్థాయికి ఎంపికైనటువంటి యోగా జట్టు పశ్చిమ గోదావరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు , షటిల్ బ్యాడ్మింటన్ జట్టు విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులందరికీ భోజన సౌకర్యం కల్పించడం జరిగింది.

**విజేతల వివరాలు :** అండర్-14 గర్ల్స్ కీర్తన, తన్మయి, తేజశ్విని, మహేశ్వరి, ప్రణతి, హారిక, కావ్య, మంజుల, లావణ్య, రజినిలు ఎంపిక య్యారు. అదే విధంగా అండర్-14 బాయ్స్ గౌతమ్ అశోక్‌కుమార్, పవన్‌కు మార్, వంశీ, లతీష్, ఎస్‌కె జంగి బంజరం, జస్వంత్‌కుమార్, గౌతమ్, వినీత, ప్రవీణ్‌కుమార్ ఎంపికయ్యారు. అదే విధంగా అండర్ -17లో గర్ల్స్ దీపిక, తనుజ, ప్రియా, కౌసార, శశికళ, గీతిక, గంగోత్రి, పావని, సమీరా, అంజలి, నవ్యశ్రీ ఎంపిక య్యారు, బాయ్స్‌లో నహిదజోగి, మహేంద్రా, బాబు సల్మాన్, గోవర్దన్, వెంకటయ్యనాయుడు, హేమంత్‌కుమార్, శివశంకర్, అరవిం‌డ్‌కుమార్ ఎంపికయ్యారు.



ఎంపికైన క్రీడాకారులు

## జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వాయిదా

### - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సత్యసాయి జిల్లాలో పర్యటిస్తున్నందున ఈ నెల 15న మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో అందరివాడు ఉత్స వ సొసైటీ ఆధ్వర్యంలో నూతన 10 అడుగుల కాంస్య విగ్రహాన్ని రూ.23 లక్షలు వెచ్చించి, ఏర్పాటు చేశారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర డెప్యూటీ ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, రాష్ట్ర సాంఘీక సంక్షేమ మంత్రి మేరుగు నాగార్జునలు హాజరయ్యేవారు. అయితే ముఖ్యమంత్రి కార్యక్రమం ఉన్నందున చెన్నేకొత్త పల్లిలో జరిగే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వాయిదా పడిందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాత్రికేయులుకు ఒక ప్రకటనలో తెలియజేశారు. తదుపరి విగ్రహావిష్కరణ కార్యక్రమం తేదిని అందరివాడు ఉత్స వ సొసైటీ ద్వారా తెలియజేస్తారని ఆయన తెలిపారు.

## 13న మెగా జాబ్ మేళా

కదిరి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 13 శుక్రవారంన రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి అబ్దుల్ ఖయూం తెలిపారు. ఈ మేరకు మంగళశారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఐటిఐ, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఆధార్ కార్డు, సంబంధిత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఇతర వివరాలకు 9390176421, 9676706976 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## 15న ఏపియుడబ్ల్యుజే జిల్లా మహా సభ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ స్ (ఏపియుడబ్ల్యుజే) జిల్లా మహా సభలను ఈ నెల 15న ఆదివారం నిర్వహించనున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి షేక్ మహ్మద్ ఆయుబ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తేది ఎన్నికైన నూతన కమిటీ ఆధ్వ ర్యంలో మహాసభ జరపాలి నిర్ణయించినట్లు తెలిపారు. 15న ఉదయం 10 గంటలకు రుద్రం పేట బైపాస్ వద్ద ఉన్న వాల్మీకి కళ్యాణ మండపంలో మహా సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభకు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడి యా జర్నలిస్టులు సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జూడో, బాస్కెట్ బాల్ క్రీడలలో సత్తా చాటిన శ్రీ చైతన్య టెక్నో విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న సాయినాథ్ 80 కెజిల విభాగంలో మొదటి బహుమతిని సాధించారు. అలాగే అండర్-17 విభాగంలో తొమ్మిదవ తరగతికి చెందిన రిషిత్, అనిరుద్ ద్వితీయ స్థానంలో నిలిచారు. అండర్-14 విభాగంలో 8వ తరగతికి చెందిన సాధిక్ 50 కెజిల విభాగంలో మొదటి బహుమతి సాధించాడు. ఫెడరేషన్ గేమ్స్ వారు ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన బాస్కెట్‌బాల్ పోటీలో 8వ తరగతికి చెందిన సయ్యద్ తౌఫిక్ మొదటి స్థానంలో నిలిచారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను ఏజిఎం సుబ్బారెడ్డి ట్రోఫీతో వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబుస్సుం కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, మహేష్, ఏఓ గోపాల్ పిఈటి కళ్యాణ్ పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఏజిఎం సుబ్బారెడ్డి

## మైనార్టీ ప్రజా సంకల్ప గర్జనసభను విజయవంతం చేయాలని ప్రజావేదిక పిలుపు



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

2024 ఎన్నికల్లో మైనార్టీ జనాభా ప్రాతిపదికన మైనార్టీలకు చట్టసభల్లో ప్రాతినిథ్యం ఖచ్చితంగా ఇచ్చేలా ప్రతి రాజకీయ పార్టీని డిమాండ్ చేస్తూ పార్టీలు, సంఘాలకు అతీతంగా ప్రజావేదికతో కలిసి వచ్చే మహాజనులతో నవంబర్ 19న అనంతపురంలోని ఆజాద్ ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్రస్థాయి మైనార్టీ ప్రజా సంకల్ప గర్జన భారీ సభకు సంబంధించి మంగళవారం గోడపత్రికను స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ప్రజావేదిక నాయకులు జాకీర్‌హుస్సేన్, ఎంఎండి ఇమాం, షేక్‌నిజామ్‌ల ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల బహుజన నాయకులు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కంబదూరి నబిరసూల్, ఖాజీ అబ్దుల్‌మజీద్, ఫాదర్ శామ్యూల్ శ్రీనివాస్, గాజుల వాసు, ఖాజీజావిద్ హుస్సేన్, షర్మస్‌వలి, తుముచర్ల బాబావలి, రియాజ్, ముస్తఫ్‌అలీఖాన్, గరీబ్‌దర్గ్‌జిలాన్, గోల్డ్‌బాష, స్రామాట్ మధు, సాకే హరి, నాగేంద్ర, సాకే చిరంజీవి, హోటల్ అలి, జుబేర్, రియాజ్, కాలేషా, హాజీపీరా, మహబూబ్‌బాష, నిసార్, సాయిపవన్, సిరాజ్, ఇమ్రాన్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న డిఎంహెచ్ఓ



కార్యక్రమంలో పాల్గొన్న డిఎంహెచ్ఓ

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధి కారి డాక్టర్ ఈబి.దేవి అనంత పురం పట్టణంలోని నీరుగంటి వీధి ప్రభుత్వ పాఠశాలలో మంగ ళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార ్యక్రమాన్ని పరిశీలిం చారు. ఈ సందర ్భంగా వైద్యసి బ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమ ంలో డిఎంహెచ్ ఒతో పాటు డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్‌రెడ్డి, సంబంధిత డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో జరిగిన 28వ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మొత్తం 7537 మంది వైద్యసేవలు తీసుకోగా 1591 మంది వైఎస్ ఆర్ కంటి వెలుగు కింద వైద్యం చేయించుకున్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం కింద 376 మందిని మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు పంపడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు.

## జిల్లా పోలీస పరిపాలన విభాగాలను తనిఖీ చేసిన ఎస్పీ

అనంతపురం, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా పోలీసు పరిపాలన విభాగాలను మంగళవారం జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ తనిఖీ చేశారు. డిపిఒలోని ఏ సెక్షన్, బిసెక్షన్, పే సెక్షన్‌లతో పాటు డిటిఆర్బీ, డిసీఆర్బీలలోని అన్ని విభాగా లను పరిశీలించారు. రికార్డుల మె యింటేన్ చేయాలని, ఫైళ్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సిబ్బంది సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు పరిపాలన అధికారి శంకర్, సిఐలు విశ్వనాథచౌదరి, వలీబాషా, ఎస్పీ సిసి ఆంజనేయప్రసాద్, ఐటి కోర్ టీం సభ్యుడు మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ అన్బురాజన్

## లేని అవినీతిని చంద్రబాబుపై రుద్దాలని చూస్తున్నారు

( మొదటి పేజీ తరువాయి )

**అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

సీఎం జగన్‌కు ప్రతిపక్షాలపై కక్ష సాధింపు మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ కేసులతో మమ్మల్ని భయపెట్టాలని చూడటం జగన్ అవివేకం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తుండటంతో దానికి భయపడిన జగన్ అవినీతి అంటూ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారన్నారు. నాలుగున్నరేళ్లుగా ఒక రూపాయి అవినీతి నిరూపించలేని జగన్, ఇప్పుడు వారిపై అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎంత అవినీతి జరిగిందనేది..

సీఐడి అధికారులు చెప్పే మాటలు చూస్తే హాస్యాస్పదంగా ఉంటుందన్నారు. అసలు అవినీతి లేని స్కిల్ డెవలప్‌మెంట్ అం శంలో కేసులు పెట్టి చంద్రబాబుని అక్రమంగా నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కేసులో ఎక్కడ బెయిల్ వస్తుందోన్న అనుమానంతో వరుసగా కేసులు పెడుతున్నారని దీనిని బట్టే ప్రభుత్వ కక్ష సాధింపు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. టిడిపి అధికారంలో ఉండగా 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని చెప్పిన సీఎం జగన్ ఇప్పటి వరకు ఒక్క రూపాయి అవినీతి నిరూపించగలిగారా అని ప్రశ్నించారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసి చంద్రబాబుకు బెయిల్ రాకుండా చేస్తున్నారని సునీత విమర్శించారు. మనుషుల్ని హత్యలు చేసి, దోపిడిలు చేసిన నేరస్తులు బయట తిరుగుతుంటే ఏ తప్పు చేయని చంద్రబాబుని జైలులో నిర్బంధించారని ఆమె అన్నారు. ఇలాంటి వాటికి టిడిపి శ్రేణులుఎక్కడ భయపడేది లేదని, ఎన్ని కేసులు పెట్టినా మేము వెనక్కు తగ్గమన్నారు. నిరసనలు తెలియజేస్తున్న తనపై కూడా వరుసగా కేసులు పెట్టుకుంటూ పోతున్నారని మాపై కేసులు పెట్టినా, జైలుకు పంపినీ పోరాటాలు మాత్రం ఆపేది లేదని స్పష్టం చేశారు.

## గురుకుల పాఠశాలలను పరిశీలించిన ఫుడ్ సేఫ్టీ అడ్వైజర్

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ గురుకుల వసతి గృహాన్ని మంగళవారం ఫుడ్ సేఫ్టీ అడ్వైజర్ కమిటీ మెంబర్ గుజ్జల లక్ష్మ ణ్‌కుమార్‌పరిశీలించారు. అక్కడ భోజనశాలను, పరిసరాలను పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థుల తో ఆయన ముచ్చటించారు. భోజనం నాణ్యతగా ఉంటోందా.. పప్పు, రసం బాగుంటున్నాయా.. చికెన్, గుడ్డు ఇస్తున్నారా.. అని ఆరా తీశారు. ఇందుకు విద్యార్థులు సైతం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అడ్వైజర్ కమిటీ మెంబర్ గుజ్జల లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం విద్యార్థుల కోసం పెద్ద పీట వేస్తూ.. జగనన్న గోరు ముద్ద పథకం అమలు చేస్తోందన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్, వార్డెన్ బయపురెడ్డిలకు సూచించారు.



మెనూను పరిశీలిస్తున్న దృశ్యం

## కాలవ హౌస్ అరెస్టును ఖండించిన డేగల



కాలవ శ్రీనివాసులుతో మాట్లాడుతున్న డేగల



కాలవ అరెస్టుకు నిరసన తెలుపుతున్న టీడీపీ నేతలు

శింగనమల, అక్టోబర్ 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులును మంగళవారం పోలీసులు హౌస్ అరెస్టు చేయడాన్ని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. ఆయన అరెస్టు విషయం తెలుసుకున్న విషయం తెలుసుకున్న వెంటనే కాలవ ఇంటికి వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కార్యక్రమాలు చేస్తున్న టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అక్రమ కేసులపై నిజాలు తెలుసుకునేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్తున్న కాలవ శ్రీనివాసులును హౌస్ అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆయనవెంట తెలుగు యువత అధ్యక్షులు నరేంద్రకుమార్ యాదవ్, కోయగూర పెద్దన్న, చెండ్రాయుడు, నారాయణస్వామి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంతకాల సేకరణలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు







సంతకాలు చేస్తున్న దృశ్యాలు

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

బిజెపి నేత ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుట్ల సూర్యనారాయణ వర్గీ యులు గత మూడు రోజులుగా మాజీ ముఖ ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుపై భారత రాష్ట్రపతికి ఫిర్యాదు చేసేందుకు ప్రజల మద్దతు కూడగట్టేందుకు సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టారు. ధర్మవరం నియోజక వర్గంలో సంతకాల సేకరణ కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గంలో మంగళ వారం పలు గ్రామాల్లో చేశారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గోనుగుంట్ల సూర్యనా రాయణ సమక్షంలో ధర్మవరం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామం నుంచి రాష్ట్రప్ర భుత్వంపై ఫిర్యాదు చేయడానికి, ఫిర్యాదు పత్రంలో గ్రామంలోని వాడవాడలో బాధపడిన ప్రతి ఒక్కరు సంతకము చేసి గౌరవ రాష్ట్రపతి గారికి గ్రామము తరుపున ఫిర్యాదు చేయడం జరుగుచున్నది.

ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.






## భద్రంపల్లి ఎస్సీ కాలనిలో తాగునీటి ఎద్దడి

బుక్కరాయసముద్రం అక్టోబర్ 10 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని భద్రంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనిలో తాగునీటి సమస్య గత మూడు నెలల నుండి అదికంగ ఉందని వాటిని అదికారుగాని,సంబందిత ప్రజాప్రతినిధులు ఎవ్వరు పట్టించుకోవడంలేదని జనసేన పార్టీ జిల్లా అదికార ప్రతినిది సాకే మురళిక్రిష్ణ అన్నారు. మంగళవారం జనసేన పార్టీ నాయకులు గ్రామంలో పర్యటించారు.తాగునీటికోసం వ్యవసాయ పొలాల్లోకి వెళ్లి నీళ్ళు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఎస్సీకాలని కి కేటాయించిన స్మశానవాటికను కొందరు కబ్జాచేశారు,స్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలని అదికారులను విన్నవించుకున్నా పట్టించు కోవడంలేదన్నారు .గ్రామానికి సంబందించిన సమస్యలను పరిష్కరించకోకుంటు గ్రామస్తులతో కలసి జిల్లా కలెక్టర్‌ను కలుస్తామని జనసేన పార్టీ నాయకులు హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదికార ప్రతినిది సాకే మురళిక్రిష్ణ, వారితో పాటు జిల్లా కార్యదర్శి చంద్రశే ఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శి విజ యలక్ష్మి, పురు షోత్తంరెడ్డి,క్రిష్ణమూర్తి, బుక్క రాయస ముద్రం మండల కార్యదర్శి ఎర్రిస్వామి, పరి తా, అనుసూయ, తదితిరులు పాల్గొన్నారు.



కాలనివాసులతో మాట్లడుతున్న జనసేన పార్టీనాయకులు

# రాజకీయ పార్టీల నాయకులు అందించిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి




మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి, డిఆర్ఓ గాయత్రీదేవి



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు అందించిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళ వారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయ కులు అం దించిన ఫిర్యాదులు, ఫస్ట్ లెవల్ చెకింగ్, తదితర అంశా లపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. ఇంటింటి సర్వేని క్రాస్ వెరిఫికేషన్ చేయాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహిం చిన సమావేశంలో మాట్లాడాలన్నారు. జిల్లాకు 7,0 70 బ్యాలెట్ యూనిట్లు, 5,500 కంట్రోల్ యూనిట్స్, 6,75 6 వివి ప్యాట్స్ రావడం జరిగిందని, వచ్చిన ఈవిఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ ఈ నెల 16నుండి నవంబర్ 10వతేదీ వరకు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ గాయత్రీదేవి, ఆర్డీఓలు మధుసూదన్, నిశాంత్‌రెడ్డి, రవీంద్ర, హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటి కలెక్టర్ సుధారాణి, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, ఈఆర్ఓలు వెంకటేశ్వర్లు, శంకరయ్య, హౌసింగ్ పిడి కేశవ నాయుడు, ఎన్ని కల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తహశీల్దార్‌లు, ఈడిటిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న ఓటర్ జాబితా డ్రాఫ్ట్ రోల్ విడుదల - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా , అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:

అక్టోబర్ 27వ తేదికల్లా ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ రోల్ విడుదల చేయనున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించి సమావేశంలో కలెక్టర్‌తోపాటు, డిఆర్ఓ కొం డయ్య పాల్గొన్నారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 16వ తేదిన ధర్మవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఉదయం 9 గంటలకు ఈవిఎంల ఫస్ట్ లెవల్ చెక్ కార్యక్రమంలో అన్ని రాజకీయా పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఎఫ్ఎల్‌సి విధానంపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర వివరించారు. ఇది చాలా ముఖ్యమైన అంశమని, సదరు కార్యక్రమం నిర్వహించే సమయంలో అన్ని రాజకీయ పార్టీల భాగస్వా మ్యం ఎంతో కీలకమన్నారు. ఎలక్షన్ కమీషన్ నుండి షెడ్యూల్ రాగానే రాజకీయ పార్టీలకు సమాచారం ఇస్తామని, జిల్లా చెందిన 3021సియు, 3030 బియూలు, 3030 వివి ప్యాట్‌లు మొ త్తం 9081 ఈవిఎంల స్కాన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. వివిప్యా ట్‌లకు యాక్సెప్టెన్సీ టెస్ట్ పూర్తయ్యిందని, మిగిలిన వాటి ప్రక్రియకొ నసాగు తుందని, అక్టోబర్ 13లోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ టెస్ట్ పూర్తయిన పిదప వచ్చేవారి ఈవిఎంల వివరాఉ రాజకీయ పార్టీలకు అందిసా మన్నారు. డిఫెక్టివ్ ఇవిఎంల వివరాలు కూడా రాజకీయ పార్టీలకు అందజే యడం జరుగుతుందని, ఈవిఎంల ఎఫ్ఎల్‌సి ద్వారా రాండమై జేషన్‌చేస్తా మన్నారు.

వాటి భద్రతా అం శంలో ఎన్నికల కమీ షన్ సూచించిన మార్గదర్శ కాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్ష ంలో మాక్ పోల్ కూడా నిర్వహిస్తామని, ఈ సంద ర్భంగా ఈవిఎంలకు సం బంధించి రాజకీయ పార్టీ లకు ఏవైనా సందేహాలు ఉంటే సంబ ంధిత బెల్ ఇంజనీరింగ్ అధికా రులు నివృత్తి చేయడం జరుగు తుందన్నారు. జిల్లాలో నిర్వహించే ఎఫ్ఎల్‌సి విధానాన్ని వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎలక్షన్ కమీషన్ కూడా ప్రత్యక్షంగా పరిశీలి స్తుందన్నారు. అన్ని ప్రక్రియలను పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందని, ఇందుకు రాజకీయపార్టీలు తమ సహకారం అందజేయాలన్నారు. ఈ సంద ర్భంగా రాజకీయ పార్టీలు వెలిబు చ్చిన పలు అంశాలకు కలెక్టర్ సమా ధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వేమయ్య యాదవ్, సిపిఎం గౌస్, గంగాధర్, వైసిపి రంగారెడ్డి, జనసేన అబ్దుల్ అబు, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్నజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

# కేంద్ర, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయండి



మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

అనంతపురం సిటీ, అక్టోబర్ 10 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య పేర్కొ న్నారు. డిపిఆర్‌సి భవన్‌లో మంగళవారం జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని కమిటీ చైర్మన్ ఎంపి తలారి రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ గౌతమి, నగర మేయర్ మహ్మద్‌వసీం, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పూర్తి స్థాయిలో పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిపై భారం పడకుండా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులను పెంపొందించాలని సూచించారు. ఆయా ప్రాంతాలలోనే వైద్య సేవలు అందితే గర్భవతులు జిల్లా కేంద్రానికి ప్రసవాలకు రావాల్సిన అవకా శం ఉండదని ఆ దిశగా అధికారులు దృష్టి సారించాలని ఆయన సూచిం చారు. అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ కింత రిజిస్ట్రేషన్ అయి నప్పటికీ చికిత్సలు అందించకుండా రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, వీటి కట్టడికి అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశిం చారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. జిల్లాలో మాతా శిశు మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రభుత్వం కోట్లాది రూపా యలు ఖర్చు చేస్తున్నా మాతా, శిశు మరణాలు పెరుగుతుండటం బాధాకర మన్నా రు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో డాక్టర్లు అం దుబాటులో ఉండటం లేదని వాటిపై అధికారుల పర్య వేక్షణ చేయాలని సూచి ంచారు. నగర మేయర్ వసీం మాట్లాడుతూ.. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదన్నారు. నగరంలోని ఇం దిరా నగర్ తదితర ప్రాంతాల్లో డాక్టర్లు అందుబా టు లో లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ.. జి ల్లాలోని ఆరోగ్యశ్రీ పరి ధిలో ఉన్న ఆసుపత్రుల్లో ఆరో గ్యశ్రీ కింద అందించే చికిత్సల జాబితాను ప్రద ర్శిం చాలని ఆదేశించారు. ఆరోగ్య శ్రీ యాప్‌పై ప్రజా ప్రతిని ధులు విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాల కింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో చేపట్టాలని పేర్కొన్నారు. పథకాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు వారివారి ప్రాంతాలలోని సమస్యలను కమిటీ దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరి ంచాలని సూచించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికా రులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల 11వ తేదిన కళ్యాణదుర్గంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

## - కళ్యాణదుర్గం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 11వ తేదిన కళ్యాణదుర్గంలో మండల స్థాయి జగనన్నకు చెబు దాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. ప్రతివారంలో బుధవారం, శుక్రవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా కళ్యాణదుర్గం మండల ప్రజల కోసం ఈ నెల 11వ తేదిన బుధవారం కళ్యాణదుర్గం మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలోని దొడగట్ట రోడ్డులో ఉన్న ఆర్డిటి ఎకాలజీ సెంటర్‌లో బుధవారం ఉదయం 10:00 గంటల నుంచి జగనన న్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికా రులు పాల్గొం టారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని కళ్యాణద ుర్గం మండల ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని జిల్లా కలెక్టర్ సూచి ంచారు.

వృద్ధునితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



# ప్రతి సంక్షేమ పథకం అమలు ఒక విప్లవమే..ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 10 ప్రబాతవార్త

నవరత్నల్లోని ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అమలు చేయడంలో దేశచరిత్రలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒక విప్లవం సృష్టించారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామంలో గడప గపకు మన ప్రభుత్వ కార్యక్ర మం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథ కాలు అర్హులైన వారికి అందుతున్నాయలేదాని ప్రజలను అడిగి తెలును కున్నా రు.అనంతరం వారు మాట్లడుతు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగిందన్నారు.మంచి జరిగితేనే రానున్న ఎన్నికల్లో జగనన్నకు మద్దతుగా నిలవాలన్నారు.దమ్మున్న ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు.ప్రజలకు అన్ని రకాల మంచి చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి మరోసారి అండగా నిలవాని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ నీలం భాస్కర్,జెసిఎస్ మండల కన్వీనర్ పసులూరు బయపరెడ్డి,పూలనారా యణస్వామి, రాధమనోహ ర్‌రెడ్డి,గువ్వలశ్రీకాంతురెడ్డి,సర్పంచు పార్వతి,సాకే లక్ష్మినారాయణ,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ వరికూటికాటమయ్య, గంగరాజు,శ్రీనివాసురెడ్డి, శ్రీనివాసురెడ్డి తోపాటు వివిద శాఖల అదికారులు,వైసిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి

# పెండింగ్‌లోవున్న తాగునీటి పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం

## - ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ చీఫ్ కృష్ణారెడ్డి ఆమోదించారు

## - విలేఖరులతో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త

నియోజకవర్గంలో పెండింగులోవున్న వివిధ తాగునీటి పనులను త్వరితగ తిన పూర్తి చేసి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకు ంటామని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం విజయ వాడలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ కృష్ణారెడ్డితో సమావే శమై పలు అంశాలను చర్చించగా ఆమోదం లభించిందని ఉరవకొండ విలేఖ రుల కు ఫోన్‌లో వివరించారు. ఉరవకొండ పట్టణంతోపాటు నియోజక వర్గంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి నట్లు తెలిపారు. కూడేరు మండలం ఉదిరిపికొండ నుంచి ఉరవకొం డకు పైప్‌లైన్ నిర్మాణం, మండల పరిధిలోని నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల నుండి అదనపు పైప్‌లైన్, విడపనకల్లు మండలం హావళిగి, పాల్తూరు, కరక ముక్కల తదితర 7 గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు బల్లన్నగుడ్డం నుంచి విడపనకల్లు మండలం హావళిగికు నూతన పైప్ లైన్ నిర్మాణం పనులు తక్షణమే ప్రారంభి ంచాలని కోరడం జరిగి ందన్నారు. ఆయా పనులు పూర్తి అయితే పట్టణంతోపాటు నియోజ కవర్గంలో తాగునీటి సమస్య పూర్తి గా పరిష్కారం అవుతుందని అన్నా రు. ఈ పనులను వీలైనంత త్వరగా ప్రారంభిస్తామని ఈఎన్‌సీ చెప్పారని వై.విశ్వేశ్వరరెడ్డి వివరించారు. ఆ య న వెంట వైసీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి. వీరన్న ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

# నాపైనే ఎందుకీ కక్ష - పోలీసులపై కాలవ ఆగ్రహం

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

శాంతియుతంగా రాజకీయ కార్యకలాపాలు సాగిస్తున్న తనపై పోలీసులు వరుస కేసులతో ఎందుకు వేధిస్తున్నారని మాజీమంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులపై రాయదుర్గం స్టేషన్‌లోనే తేల్చుకుంటానని బయలుదేరిన ఆయనను మం గళవారం ఉదయం అనంతపురంలోనే గృహ నిర్బంధం చేశారు. పోలీసు లను ఛేదించుకుని రోడ్డుపైకి వచ్చిన కాలవ శ్రీనివాసులు ఇంటి ముందు నిరసనకు దిగారు. అక్కడే విలేకరులతో మాట్లాడారు. తమ నాయకుడు నా రా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా గాంధయే పద్దతుల్లో నిరసన తెలియచేస్తూంటే రోజు కేసులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు కేసులు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు అన్నిం టిలో తనను మొదటి ముద్దాయిగా చేర్చారన్నారు. పోలీసుయాక్ట్ 30 అమ లులో వుందని చెబుతున్న పోలీసులు మూడు రోజుల క్రితం ఎమ్మెల్యే కాపు రామ చంద్రారెడ్డి జన్మదిన వేడుకల పేరుతో రెండు గంటలకుపైగా ట్రాఫిక్ జామ్ చేసి డిజెలతో నానా రభస చేస్తే వారిపై కేసెందుకు పెట్టలేదని నిలదీశారు. పోలీసు ఆంక్షలు అధికారపార్టీ వారికి వర్తించవా అని ప్రశ్నించారు. సంబం ధిత వీడియోను విలేకర్ల ఎదుట కాలవ ప్రదర్శించారు. వైసిపి నాయకులకొక చట్టం తమకొక చట్టం వుంటుందా అని కాలవ అన్నారు. రాయదుర్గంలో తనకు, టిడిపి కార్యక్రమాలకు వస్తున్న ప్రజాదరణను ఓర్వలేని వైసిపి నాయ కులు పోలీసులపై వత్తిడి తెచ్చి చీటికీ మాటికి తనపైన, టిడిపి కార్యకర్త లపైనా తప్పుడు కేసు లు పెట్టిస్తున్నారని అభిప్రా య పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కాపు రామచం ద్రారెడ్డి ప్రభుత్వ సల హాదారు సజ్జల రామకృ ష్ణారెడ్డి ద్వారా పోలీసులకు తగిన ఆదేశాలు ఇప్పిస్తు న్నారని ఆరో పించారు. అందువల్లే తనపై అకార ణంగా వరుస కేసులు నమోదు చేస్తున్నార న్నారు. తనపైనే కక్షపూరితంగా కేసులు నమోదు చేస్తున్న విషయాన్ని కళ్యాణ దుర్గం డిఎస్‌పి దృష్టికి తీసుకె ళదామనుకుంటే గత కొన్ని రోజులుగా తన ఫోన్‌కు ఆయన స్పందిం చడంలేదన్నారు. జిల్లా ఎస్‌పి కొత్త గా వచ్చారని రాయదుర్గంలో జరుగుతున్న విషయాలపై ఆయనకింకా స్పష్టత వచ్చి వుండ దన్నారు. అందువల్ల గత్యంతరం లేకనే పోలీసు స్టేషన్‌కు వెళ్లా లనుకుంటున్నట్లు కాలవ పేర్కొన్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతా ధికారులు రాయదు ర్గంలో పోలీసుల ఏకపక్ష దోరణిపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



కాలవ శ్రీనివాసులును అడ్డుకుంటున్న పోలీసులు

# పోలీస్‌క్వార్టర్స్‌కు మోక్షమెప్పుడో.. - వృథాగా విలువైన స్థలం

మడకశిర టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలో అత్యంత విలువైన స్థలంలో ఉన్న పోలీసు క్వార్టర్స్ శిథిలావస్తకు చేరుకున్నాయి. పట్టణంలో శరవేగంగా అభివృద్ది చెందుతున్న ఈ ప్రాంతంలో పోలీస్ స్టేషన్ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. సర్కిల్‌కు చెందిన పోలీస్‌స్టేషన్ పక్కనే ఏర్పాటు చేశారు. ప్రతి నిత్యం పోలీసు సిబ్బంది అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో పోలీస్‌స్టేషన్ పక్కనే పోలీసు వసతి గృహంతోపాటు క్వార్టర్స్‌ను నిర్మించారు. ఎంతో ముందు చూపుతో 35 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ క్వార్టర్స్ తలుపులు, కిటికీ లు ఊడిపోయి, గోడలు పెచ్చులూడి ప్రస్తుతం శిథిల దశకు చేరాయి. పోలీస్ క్వార్టర్స్ ప్రమాదకరంగా మారాయి. చాలా ఏళ్ల క్రితం పోలీసు సిబ్బంది కోసం నిర్మించిన క్వార్టర్స్ శిథిలావస్తకు చేరుకున్నాయి. రానున్న వర్షాలకు ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఇవి ప్రమాదకరంగా మారినా కూడా పక్కన నియోజకవర్గంలో విధులు నిర్వర్తి స్తున్న కొంత మంది పోలీసులు అందులోనే నివసిస్తున్నారు. ఇందులో ఉంటు న్న పోలీస్ సిబ్బంది ప్రభుత్వం నుంచి హెచ్ఆర్ తీసుకుంటూనే ఇక్కడే ఉంటున్నారు. చాలా మంది కానిస్టేబుల్స్ తమకు హౌస్‌రెంట్ అలవెన్స్ రావడం, అద్దె చెల్లించడం తప్పడంతో ఇక్కడే ఉంటున్నారు. అంతేకాకుండా స్థానికంగా కొంత మంది పోలీసులకు ఇల్లు ఉన్న వాటిని అద్దెకు ఇచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఈ క్వార్టర్స్‌లోనే నివసిస్తూ పబ్బం గడుపుతు న్నారు. క్వార్టర్స్ కూలిపోయే స్థితికి వచ్చినా కూడా ఇక్కడ నుంచి వెళ్లిపో వడం లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా పోలీస్ అధికారులు వారితో క్వార్టర్స్‌లో నుంచి ఖాళీ చేయించాలని పలువురు కోరుతున్నారు. వర్షాలకు క్వార్టర్స్ కూలిపోతే పోలీసుల కుటుంబాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని వెంటనే వారిని ఖాళీ చేయించాలని పలువురు కోరుతున్నారు. వర్షాకాలంలో కాలం చెల్లిన భవనాలను కూల్చే పనులు చేస్తున్న ఉన్నతాధికా రులు వీటిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. పోలీస్ క్వార్టర్స్‌లో హోంగార్డులు, కానిస్టేబుళ్లకు చెందిన దాదాపు 10 కుటుంబాలు ఉ ంటున్న ట్లు తెలిసింది. క్వార్టర్స్‌లో చేరేందుకు సాధారణంగా వాటి పరిధజలోని ఎస్‌హెచ్ఓ అనుమతి తీసుకుని ఇందులో చేరాలి, కానీ ఇప్పుడు ఉంటున్న వారు ఎవరి అనుమతి తీసుకోకుండానే కుటుంబాలతో కలిసి వచ్చి ఇందులో ఉంటున్నట్లు తెలిసింది. దీంతో ఈ ప్రాంతంలో పిచ్చి మొక్కలు పెరిగిపోయా యి. ఇటు జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఎలాంటి చొరవ చూపకపోవడం విచారకరమని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి శిథిలావస్తలో ఉన్న క్వార్టర్స్‌ను తొలగించి నూతన క్వార్ట ర్స్‌ను నిర్మిస్తే సిబ్బందికి ప్రయోజనంతోపాటు ప్రజలకు పోలీసులు అందు బాటులో ఉంటారన్న అభిప్రాయాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.



శిథిలావస్తకు చేరుకున్న క్వార్టర్స్

# జగన్‌రెడ్డి ఆనందం కోసం సిఐడి కేసులు

## - అక్రమ కేసులకు భయపడేది లేదు - ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటాం

## - అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

జగన్‌రెడ్డి ఆనందం కోసం సిఐడి అధికారులు అతి చొరవ తీసుకుని కేసు లు నమోదు చేస్తున్నారని, అక్రమ కేసులు భయపడేది లేదని ప్రజా క్షేత్రం లోనే తేల్చుకుంటామని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభా కర్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం అర్బన్ కార్యాల యం లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే జగన్‌మోహన్‌రెడ్డి వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారన్నారని, స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒకదాని తర్వాత ఒకటి కేసులు బన యిస్తున్నారని, టిడిపి హయాంలో ఆరు లక్షల కోట్ల అవినీతి జరిగిం దంటూ వైసీపీ నేతలంతా నోరు నెత్తి బాదుకుంటున్నారని అధజకారంలోకి వచ్చి నాలుగేళ్లైనా 60 రూపాయల అవినీతి కూడా నిరూపించలేకపో యార ని, రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్ మెంట్ ఏర్పాటు చేశామని, కానీ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ కక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి, యువతకు ఉపాధి లేకుండా చేశారన్నారు. ఈ కేసురిమాండ్ రిపోర్టు పేజీ నెంబర్ 16లో, ఒక పేరాలో రూ.145.37 కోట్లని మరోపేరాలో రూ.279 కోట్లని, పేజీ నెంబర్ 21లో అసలు ఈ సొమ్మంతా ఎటుపో యి ందో ఎవరి ఖాతాలోకి వెళ్లిందో తెలియదని సిఐడి చెప్పిందన్నారు. డబ్బు ఎంతో తెలియకుండా ఎవరి ఖాతాలోకి వెళ్లిందో తేలకుండా చంద్రబాబు తప్పు చేశారని ఎలా అంటారని, ఫైబర్ ఖర్చు రూ. 280 కోట్లు ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.900 కోట్లని, రాష్ట్ర ప్రజలకు నెలకు రూ.149కే ఇం టింటికీ ఇంటర్నెట్, ఫోన్, టీవీ, ఛానల్ సౌకర్యం కల్పించామ న్నా రు. ఎలాంటి అవినీతి జరగ కుండా కేవలం రాజకీయ కక్ష దురాలో చన తోనే అ క్రమ కేసులు మోపు తున్నా రని, వ్యవస్థల్ని మ్యానేజ్ చేసి బెయి లు రాకుండా అడ్డుకుంటున్నారని, వైసీ పీ పాలనలో నేరస్తులు బయట తిరు గుతున్నారని నిరపరాధులు చెరసాల లో ఉంటున్నారని, అరాచక పాలనకు కాలం చెల్లిందన్నారు. కేసులు పెట్టి భయ పడేది లేదని ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటా మన్నారు.

**ప్రతిపక్షాలను అనచడానికి పోలీసులను..** రాష్ట్రంలో ప్రజాస్వా మ్యం మంట కలుస్తోందని ప్రతి పక్షాలను అణచడానికి పోలీసు వ్యవస్థను విని యోగిస్తున్నారని, ఇది మానవ మనుగ డకే ప్రమాదం అన్నారు. దేశంలో ఎక్కడా గంజాయి కేసులు నమోదైన దాని కి మూలం రాష్ట్రంలోనే ఉన్నాయని, యువత మాదకద్ర వ్యాలకు బలై పోతున్నారని దానికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. పక్షపాత ధోరణితో ముఖ్య మంత్రి వ్యవహరి ంచడం సరైంది కాదని, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని, ప్రజా స్వామ్యాన్ని రక్షించాలన్నారు.



మాట్లాడుతున్న మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

# దైవాను గ్రహంతో రాక్షస ప్రభుత్వం అంతం

( మొదటి పేజీ తరువాయి ) జైలుకు పంపడం సబబు కాదన్నారు. సైకో జగన్ కక్షపూరితంగా జైలుకు పంపారని అతని సైకో ఇజానికి ఆయన మీటింగ్‌లో మాట్లాడిన మాటలే నిదర్శనమన్నారు. రాక్షస మనస్తత్వంతో రాజకీయాలు చేసి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అంతమొందించాలంటే మానవ ప్రయత్నంతోపాటు దైవానుగ్రహం అవసరమని రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించాయని, అందులో భాగంగా పట్టణంలోని శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో తమ నాయకుడు ఆయుఆరోగ్యాలతో నిర్ధోషిగా బయటకు రావాలని పూజలు నిర్వహించారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి తన విశ్వరూపాన్ని చూపుతూ అన్ని వర్గాలను మోసంచేస్తున్నారని ఆరోపించారు. తండ్రి మృతిని అడ్డం పెట్టుకుని ప్రజల్లో తిరిగిన జగన్‌మోహన్‌రెడ్డికి జాలి, సానుభూతి కలిగిందని ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చారన్నారు. ఇప్పుడు ప్రజల్లోకి వస్తే ఎదురించి తిరగబడుతారని గుర్తు చేశారు. మీ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు విసిగెత్తి పోయారని, వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. మీ పార్టీ నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో నియోజకవర్గం నుంచి మీ పార్టీ నాయకులు రాలేదని మీపై, మీ పార్టీపై నమ్మకం లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి రాక్షసత్వాన్ని ప్రభుత్వ వైఫల్యాలను, చంద్రబాబు అక్రమ అరెస్టు తదితర విషయాలపై ప్రతి గ్రామంలో సందర్శించి కరపత్రికలను అందజేస్తామన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజల్లో మరింత స్థాయిలో చైతన్యం కల్పిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరింత రెట్టింపుతో పని చేసి వైసీపీ అరాచకాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ప్రాంగణంలో మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్